ఆ కిటికీ

గోవిందరాజు శ్రీనివాసమూర్తి

అప్పుడే డాక్టరు వచ్చి ఇంజెక్షను ఇచ్చి వెళ్లాడు.

"చక్రాల కుర్చీ"లో కూర్చుని ఉన్న ఆనందరావు కాళ్లమీదకు దుప్పటి లాక్కున్నాడు. సగం తాగి వదలి పెట్టిన కాఫీ మళ్లా తాగాలని ప్రయత్నించాడు. కాని అది అప్పటికే చల్లారిపోయింది.

"అమ్మా, కొంచెం కాఫీ ఇవ్వు." వంటింట్లోకి కేకేశాడు.

"అలాగే నాయినా" —వంటింట్లోంచి అమ్మ కంఠం.

వీల్‌ఛేర్ లాక్కుంటూ పుస్తకాల ర్యాక్ వద్దకు వెళ్లాడు. 'క్రైమ్ అండ్ పనిష్‌మెంటు' ఇవతలకు తీశాడు.అప్పటికది రెండు మార్లు చదివాడు. అం ునా, మళ్లా చదవాలనిపిస్తుందతడికి. అప్పటికప్పుడే నవలలో నిమగ్నమైపోయాడు. అమ్మ కాఫీ తెచ్చి ఇచ్చినప్పుడు గాని, కాఫీ అడిగిన మాట గుర్తుకు రాలేదతడికి.

కాఫీ తాగుతూ "డాక్టరు ఏమన్నాడమ్మా?" అనడిగాడు.

"త్వరలో నయం అవుతుందన్నాడు నాయినా. మరేమి కంగారు పడకండన్నాడు."

"నువ్వు నమ్మావా అమ్మా".

ఒక్క క్షణం అతడి ముఖంలో చిరునవ్వు ఉదయించి వెంటనే అంతర్థానమయింది.

అమ్మ లోనికివెడుతూ పమిట చెంగు నోటికడ్డం పెట్టుకోవడం అతను గమనించక పోలేదు.

*   *   *

ఇవాల్టికిది ఆరో రోజు.

విశాఖ పట్నం పెద్ద ఆస్పిటల్‌లో గడిపిన ఆరు నెలలూ ఆరు యుగాలయినా, ఈ ఆరు రోజులు ఆరు క్షణాల్లా దొర్లి పోయాయి. స్వంత ఇంటి మహత్యం అటువంటిది. ఇక్కడకు మళ్లా తిరిగి వస్తానని అతడు ఏనాడూ గ్రాహించలేదు— అందుకే అతని ఆనందానికి అవధి లేదు.

నవల వళ్లోపెట్టుకొని కుర్చీ జరుపుకుంటూ వరండాలోకి వచ్చాడు. తోటమాలి మొక్కలకు నీరు పెడుతున్నాడు. గోడ పక్కని మందార పువ్వులు గర్వంగా ఊగిసలాడుతున్నాయి. దొడ్డంతా కమ్మటి మట్టి వాసన వెదజల్లుతూంది—.

ఆకాశంకేసి చూశాడు.

మబ్బులన్నీ చెల్లా చెదురుగా పరుగెడుతున్నాయి.

అలా చూస్తూ సాయంత్రాలు గడిపేయగలడు. మధ్యాహ్నం మాత్రం గదిలో బంధింపబడ్డ ఖైదీలా అనుపిస్తుందతడికి.

చిన్న నాడు స్కూల్లో ఫుట్‌బాల్‌ఆటలో మొదటి బహుమతి గెల్చుకున్న తన కాలికేసి చూసుకున్నాడు. అది ఈ నాడు సగం మాత్రమే మిగిలి పోయింది. మిగతా సగం కూడా పోవచ్చు. డాక్టర్ల మాటల మీద అతడికి ఎంత మాత్రం నమ్మకం లేదు. వాళ్ళు నమ్మించి గొంతు కోస్తారని అతడివిశ్వాసం.

విశాఖ పట్నంలో ఛీఫ్ సర్జను అనలా మరి, "నీకేం భయం లేదు. మామూలుగానే నడుస్తావ్" అని 'ఏదీ అతడి మాట నిజమయితే సగంకాలేమయింది? ఈ డాక్టరు కబుర్లూ అంతే'—

పిట్టలు గూటికి చేరుకుంటున్నాయ్— వాటి జీవితమే హాయి. వాటికి డాక్టర్ల బాధ లేదు. తనను మానవ జన్మ ఎత్తించిన భగవంతుడ్ని కోపగించుకున్నాడు ఒక్క క్షణం. నిట్టూర్చి మళ్లా నవలలో మునిగి పోయాడు.

రాత్రి ఎనిమిదయింది. గదిలో టేబిల్ మీద అన్నం వడ్డించి కేకేసింది అమ్మ.

అతడు భోంచేస్తున్నంత సేపూ అమ్మ కంట తడి పెట్టుపెట్టుకుంటూనే ఉంటుంది—అదీ సహించలేదతడు.

"ఒక కవి ఏమన్నాడో తెలుసా అమ్మా?—'ఒక కాలువిరిగితే రెండు కాళ్లూ విరగలేదని సంతోషించు' అని. నాకేం అమ్మా, ఇంకో కాలు ఉంది—పైగా నువ్వున్నావ్."

అమ్మ వలవల ఏడ్చింది. అతడి ముఖం మాత్రం ప్రశాంతంగా ఉంది. అమ్మ ఏడుపు అతడికి అలవాటే.

"అదే వద్దంది అమ్మా! భగవంతుడికి ఏ నాడో అపచారం చేశాను. వూరికే ుతడు నామీద కక్ష పెట్టుకోడుగా."

అమ్మ లోపలకు వెళ్లి పోయింది.

ఆనందరావుకు తను ఎరుగున్నంత వరకూ తండ్రి గుర్తు లేడు. తన చిన్న నాడే ఆయన ఇహలోకం చాలించాడు. అప్పటినుండి అమ్మే తనకు సర్వస్వం అయింది. ఆమెకు ఈ ఆనందం కూడా లేకుండా ఈ లోపం తనకు ందుకు కలిగించాడో భగవంతుడు! ఏదో అపచారం చేసే ఉంటాడు.

రాత్రి బాగా పొద్దు పోయాక కాని నిద్ర పట్టదు ఆనందరావుకి. ఏ పదకొండో అయితే గాని ఆ కుర్చీ వదిలి పక్క మీదకు చేరలేడు. పక్కమీద నడుం వాల్చి కిటికీలోంచి కనుపిస్తున్న నక్షత్రాలను లెక్కపెట్టి లెక్క కుదరక ఏ అర్ధరాత్రో కునుకు పడు

టుంది—ఒక సంవత్సరంగా ఈ అలవాటు మారలే దతడికి.

*　　*　　*

మర్నాడు పొద్దుట కాఫీ తాగి పేపరు తీసుకుని గదిలోనే కిటికీవేపే కుర్చీ జరుపుకున్నాడు ఆనందరావు. మరో రెండు నిముషాల్లో అతడి దృష్టి నాకర్షించింది పక్కింటి కిటికీ—చువ్వల వెనగ్గా బొట్టు పెట్టు కుంటున్న ఒక అందమయిన ముఖం!

మరో మాటు ఆవేపే చూశాడు. నల్లటి చువ్వల వెనగ్గా బొట్టు పెట్టుకొంటున్న అందమైన తెల్లటి ముఖం. క్షణంలో మాయమైంది. అవతల గదంతా చీకటైంది!

మెత్తగా నవ్వుకుని వార్తల్లో మునిగి పోయాడు ఆనందరావు.

ఆ రోజు సాయంత్రమే ఆ ముఖం మళ్లా క్షణ మాత్రం కనుపించి అదృశ్యమైంది. మర్రోజు ప్రొద్దుటా అంతే.

మధ్యాహ్నం అమ్మని అడిగాడు—పక్కింట్లో ఎవ రని?—

"ఎవరో నాయినా, రిటైర్డు తాసిల్దారుగారట. మూడు రోజులాయె అద్దెకొచ్చారు." అంది.

అంతకు ముందు మూడు నెల్లుగా ఆ ఇల్లు ఖాళీగా ఉందని అతడు ఎరగడు.

తర్వాత వారం రోజుల్లోనూ పది పన్నెండుసార్లు ఆ ముఖం కనిపించిందతడికి. కనుపించిన ఒక్క క్షణంలోనూ అతడి వళ్లు గగుర్పొడిచేది. ఆ గగు ర్పాటుకే మళ్లీ సాయంత్రం దాకా నిరీక్షించేవాడు. ఒక్కోమాటు నిరాశ పడేవాడు. ఒక్కోమాటు ఒకే నిముషంలో రెండు మూడు మాట్లు వళ్లు గగుర్పొ డిచేది.

పదిహేను రోజుల్లో నవలలు చదవటం పూర్తిగా మరిచి పోగలిగాడు—ఆ ముఖం—నక్షత్రాలు ఇవే అతడికి హాయిని ఇస్తున్నాయ్.

డాక్టరు ఇంజక్షనులకు చురుక్కుమన్న పోటు కూడ మరుక్షణమే పోతున్నది—ఆ కిటికీ హాయినిస్తు న్నదతడికి.

ఒక రోజు డాక్టరు అమ్మతో "లాభంలేదు. మళ్లీ ఎగ బెట్టింది. మద్రాసుకు తీసుకెళ్లండి" అనడం విన్నాడు.

మిగతా సగం పోయేందుకేగా—

మద్రాసునుంచి తిరిగి రానీకుండా చేయమని మన స్సులోనే భగవంతుడికి నమస్కారం చేసుకున్నాడు.

"మద్రాసు వెళ్లాలంటున్నారు. డాక్టరుగారు" అమ్మ అన్నమాట తనకు వినిపించినా మాట్లాడ లేకపోయాడు.

మూడు రోజుల తర్వాత మద్రాసుకు బయలు దేరాడు ఆనందరావు. అమ్మ కావలసిన సామానంతా సర్దింది. బయలుదేరేముందు ఆ కిటికీ వంక చూశాడు. కాని ఆ ముఖంమాత్రం కనుపించలేదు. అతడి హృదయం బరువెక్కింది. కాని వెళ్లటం తప్పలేదు.

*　　*　　*

ఆర్నెల్ల తర్వాత కాలితో మరికొంత భాగాన్ని మద్రాసుకు అర్పితం చేసి తిరిగి స్వస్థలం చేరుకున్నాడు ఆనందరావు.

ఇంట్లో అడుగు పెట్టినవెంటనే ఆత్రుతగా ఆ కిటికేసి చూశాడు. అప్పటికప్పుడే ఆ ముఖం కనుపిస్తే చాలుగుండునని అతడి మనసు ఉబ లాట పడుతున్నది. అప్పుడు కాని అతడికి తెలిసిరాలేదు. — తాను అత్యంత ప్రీతిపదంగా హృదయంలో దాచుకున్న వస్తువుల్లో ఆ ముఖం ఒకటని—లేకపోతే తనకా ఆత్రుత ఎందుకు?

ఆ సాయంత్రంకూడ ఆమె కనుపించలేదు. మర్రోజూ అంతే— అలాగే మూడు రోజులు గడచి పోయినై. వళ్లంతా కళ్లు చేసుకుంటున్నాడు, కాని ఆమె కనుపించటంలేదు.

అమ్మ కాఫీతెచ్చి టేబిల్‌మీద పెడుతూంటే అడిగాడు. 'అమ్మా పక్కింటిలో ఓ అమ్మాయి కనుపిస్తూండేది?—ఆమె ఇప్పుడు ఇక్కడ లేదా?' అని— ఈ విషయం అడిగేందుకు అతడి కెంత సిగ్గేసిందని!

అమ్మ నవ్వింది. 'ఆ అమ్మాయి తాసీల్దారు గారి మూడో అమ్మాయి. రెండు నెల్లక్రితం పెళ్లయి అత్తారింటికి వెళ్లిందట!'

ఆపైన అమ్మ ఏంచెప్పిందో అతడికి వినపడ లేదు. కుర్చీలో అలాగే వెనక్కువాలి పోయాడు.

అరగంట తర్వాత నెమ్మదిగా పుస్తకాల రాక్ వద్దకు చేరాడు. ఏ పుస్తకమూ ఇవతలకు తీయ బుద్ధి పుట్టలేదు. పేపరు చదవబోయి విసుగుతో విసిరి టేబుల్‌మీద పడేశాడు. కిటికీలోని పూల కుండీలోని పువ్వు కోయబోయి కుండునే కింద పడేశాడు. ఎందుకో అతడి మనసు మనసులో లేదు. వరండాలోకి వచ్చినా అతడి మనసు ఈ లోకంలోకి రాలేదు.

తోటమాలి అప్పుడే మొక్కలకు నీరుపెడు తున్నాడు. గోడపక్కని మందార పూవులు కళా విహీనంగా వూగిసలాడుతున్నాయి. దొడ్డంతా ఆవిరి ప్రసరిస్తున్నది. ఆకాశంలోని మబ్బులన్నీ భయంతో పరుగెడుతున్నాయి.

అమ్మ దొడ్లోకి వచ్చింది. ఇన్ని మందార పువ్వులు కోసి వళ్లో పోసుకుని లోనకెడుతున్నది.

'అంటే అమ్మా, ఆ అమ్మాయి తిరిగి రాదా?'

అమ్మ నవ్వుకి అంతులేదు— ఆ నవ్వులో జాలి కూడ మిళితమైయుంది.

'అదేం ప్రశ్న నాయనా పెళ్లయింతర్వాత ఆమె భర్త ఇష్టం.'

'వూహూ,' అనగలిగాడు.

తనకు ప్రసాదించిన ఈ కొద్ది ఆనందాన్నికూడ లాక్కుపోయిన భగవంతుడికి రూఢిగ తనమీద కక్ష అని నిర్ణయించుకున్నాడు.

*　　*　　*

ఈసారి అతడు వేలూరు ఆస్పత్రికి వెళ్లి రావలసి వచ్చింది. మూడు నెలలకు తిరిగి స్వస్థలం చేరు కున్నాడు. ఇప్పుడుమాత్రం కాలు యధా ప్రకారం గానే ఉన్నది. వేలూరు ఆస్పత్రంటే అతడికి గురి ఏర్పడ్డది. మొదలే అక్కడకు వెళ్లి ఉంటే బాగుం డేదేమో!

వచ్చిన రోజు రాత్రి భోంచేసి పడక మీదకు చేరి నక్షత్రాలను లెక్కపెడుతున్న సమయంలో పక్కింటి కిటికీలోంచి నవ్వులు వినిపించాయి. అందులో ఓ స్త్రీ కంఠం కూడ ఉంది. పడకమీంచి కుర్చీలో అతికష్టంమీద కూర్చుని గబగబా కిటికీ కేసి చూశాడు. అవతల కిటికీ తలుపులు మూసి ఉన్నై. క్షణకణానికి నవ్వులుమాత్రం వినపడు తున్నై. ఎవరై యుంటారు.? ఆ స్త్రీ కంఠం ఎవరిది?— తాను ఎరిగున్న అమ్మాయిదా?— లేక మరొకరిదా?— మరి రెండో కంఠం ఎవరిది అతడి ప్రశ్నలకు సమాధానం దొరకలేదు. అప్పటి దాకా వినిపించిన నవ్వులు ఇహ వినపడనూ లేదు. అతడూ పక్కమీదకు మెల్లిగా చేరాడు.

పొద్దుట అమ్మ చెబితే కాని తెలియలేదు. ఆ నవ్వులు తనకు కిటికీలో కనుపించే అమ్మా యివీ—ఆమె భర్తవీ నని. ఆమె, ఆమె భర్తా ఇక్క డకు వచ్చి నెలరోజులయిందట. ఈ మాటలు వింటూంటే అతడి హృదయం కెరటంలా ఉరి కింది; విహంగంలా విహరించింది.

ఆ క్షణం నుంచీ ఆ కిటికీ వైపు నుంచీ దృష్టి మరలించలేక పోతున్నాడు. ఆమె ఏ నిముషా నైనా కనుపించవచ్చు. వివాహం అయిం తర్వాత ఆమె ముఖంలోని మార్పును చూడాలని అతడి మనసు ఉవ్విళ్లూరుతున్నది.

మధ్యాన్నం మాత్రం లీలామాత్రంగా కనుపించి. అతడి హృదయంలో దీపం వెలిగించి మాయ మైంది. సాయంత్రమూ అంతే!

రాత్రి మాత్రం తాను నక్షత్రాల లెక్కలో సతమత మౌతూంటే పక్కింటి కిటికీలోంచి సంగీతంలా నవ్వులు వినిపించేవి. మధ్య మధ్య భయంకరమైన నిశ్శబ్దం. మళ్లీ అవే నవ్వులు— లోకం యావత్తూ నవ్వుతున్నట్టు అనిపించిం దతడికి.

రోజులు నిముషాల్లా దొర్లిపోతున్నై. కాలి బాధ అతడికి తెలియటంలేదు. ఇంజెక్షన్ల మరుకు అసలు తెలియటంలేదు. ఆమె నవ్వులో అతడికి జీవితం మూడు పూవులూ, ఆరు కాయ లైంది. దొడ్లోని మందారలన్నీ కైపెక్కి విలా సంగా వూగిసలాడుతున్నాయి. ఎక్కడనుంచి వచ్చిందో ఈ హాయి!—జీవితం అంటే తీయని కలగా పరిణమించిందతడికి.

అతడి ముఖంలోని ప్రశాంతతకు అమ్మ అబ్బురపడుతున్నది. అప్రయత్నంగా 'పిచ్చి నాయన' అనుకుంటుంది.

ఒకరోజు అర్ధరాత్రి, ఎంత వేసంకాలం అయినా అలవాటు ప్రకారం గదిలోనే పడు కుంటానని పట్టుబట్టాడు ఆనందరావు.

"ఉక్క పొయ్యదురా నాయనా?"

'ఫాన్ ఉందిగా.'

అమ్మ ఇహ మాట్లాడలేదు. అతడి ఇష్టం ప్రకారమే గదిలో పడుకున్నాడు.

రాత్రి పదకొండు అయియుంటుంది.

అతడు తన గదిలో కిటికీ పక్కన చీకట్లో కుర్చీమీద కూర్చుని ఉన్నాడు. పది నిముషాల్లో పక్కింటి కిటికీ బార్లా తెరువబడింది. వెంటనే అతడికి కనుపించిన దృశ్యం అతణ్ణి చకితుణ్ణి చేసింది. అదే—అదే అమ్మాయి, వేయి సూర్యుల కాంతితో వెలిగిపోతున్న ఆ అమ్మాయిని రెండవ వ్యక్తి బలంగా దగ్గరకు లాక్కుంటున్నాడు!

ఆనందరావు గజగజ వణికిపోయాడు. అతడి ముఖం సిగ్గుతో కుదించుకుపోయింది. ఇవతలకు

64 వ పేజీ చూడండి

తగ్గింపు ధరలు

ఆకర్షణీయమైన రంగులలో మిక్కిలి అందమైన నవీన డిజైనులలో చేనేత చీరలు. ఒక్కొక్కటి ధర రు. 7/50. 2 చీరలు రు. 14. 3 చీరలు రు. 20. డీలక్సురకం ఒక చీర రు. 11. 2 చీరలు రు. 21. 3 చీరలు రు. 30. స్పెషల్ రకం చీరలు 1కి రు. 15. 2 చీరలు రు. 28/-. 3 చీరలు రు. 39/-. అన్నిటికిపోస్టేజి ప్యాకింగు ఉచితం. 2 చీరలు కొనువారికి ఒక జత ఇయర్ టాప్స్, 3 చీరలు కొనువారికి ఒక బ్లవ్స్, ఒక జత ఇయర్‌టాప్స్, ఉచితముగా పంపబడును. కొద్ది స్టాకుగలదు. మీ ఆర్డరును వెంటనే పంపండి. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

THE ROYAL STORES (APM2)
Post Box No. 1774. Delhi 6.

వెన్ను విరిగే భారం

కుటుంబనియంత్రణకు ప్లానిటాబ్

PLANITAB
CONTRACEPTIVE OVULES

నమ్మకము * సులభము * చౌక
మీ డాక్టరుని సంప్రదించండి
లేక వివరములకు మాకు వ్రాయండి

HIND CHEMICALS LTD., KANPUR

ఆకిటికీ

14 వ పేజీ తరువాయి

జరగబోతుంటే పూలకుండీ చేతికి తగిలి కింద పడ్డది.

వెంటనే పక్కింటి కిటికీలోంచి 'ష్' అన్న శబ్దమూ కిటికీ తలుపులు బంధింపబడ్డమూ ఒకే మాటు జరిగాయి. కిటికీ తలుపు వేసిన వ్యక్తి నల్లగా, బలిష్ఠంగా కనుపించాడు.

'నన్ను చూశాడేమో'—ఈ అనుమానం వచ్చే సరికి ముచ్చెమటలూ పోశాయి ఆనందరావుకి.

'నేను చేసింది ఎంత హీనమైన పని'—అని తనను తనే అసహ్యించుకున్నాడు.

ఆ రాత్రంతా అతడికి నిద్ర పట్టలేదు.

ఆ తీయటి జీవితాన్ని తాను పొందలేడు. ఒకవేళ ధనం అడ్డుపెట్టి పొందినా, అది మరొకరి గొంతు కోయటమే అవుతుంది—ఈ విషయంమీద అతడు ఆలోచించుకుని బుర్ర బద్దలు కొట్టు కున్న రోజులు గుర్తుకొచ్చినయ్. ఇహ నిద్ర ఎలా పడుతుంది ?

మర్రోజు డాక్టరు ఇంజెక్షను ఇచ్చి వెళ్లిం తర్వాత కిటికీవద్దకు జరిగాడు. ఆమె ముఖం ఒక్క సారి చూడాలని ఉన్నది.

గడియారం భారంగా గంటలు కొడుతున్నది. గంటమీద గంట దాటిపోతున్నది. ఫలితం శూన్యం అయింది. తన నిట్టూర్పులు తనకే బరువుగా తోస్తున్నై.

ఆమె కనుపించలేదు. ఎందుచేత ?—ఏమో, ఆమె కిదేనా పని ?—కాని ఆ ముఖ సందర్శనం కోసం ఒక హృదయం తపించిపోతున్నది—ఆమెకు జాలి లేదూ !

'ఆనందూ అన్నం వడ్డించాను'—అమ్మ కేక.

కాని ఆ అమ్మాయి అన్నిటికి అతీతురాలు !

'ఆ కిటికీ వదిలిరా నాయనా, అన్నం చల్లారి పోతున్నది'—

ఎంత అసహ్యమైనమాట—తను కిటికీ 'పట్టు కుని వేళ్లాడిపోతున్నాడా ?— నిజంగానా !—

గబగబ కుర్చీలాక్కుంటూ భోజనం టేబిల్ వద్దకు వచ్చాడు.

* * *

రెండు రోజుల తర్వాత ఒక అర్ధరాత్రి పక్కింటి కిటికీలోంచి సన్నగా మూలుగులు వినిపించి ఆపైన దిగమింగుతున్న ఏడుపులు వినిపించినై ఆనంద రావుకి. చెవులు రిక్కించాడతడు. ఎవరు, ఆ అమ్మాయేనా ?—అతడు నమ్మలేదు. అందం మూర్తీభవించిన ఆ అమ్మాయి ఏడుస్తుందా ?—ఛ—మరెవ్వరో అయుంటారు.

తర్వాత కొన్ని రోజులు అదే సమయానికి మళ్లీ అవే ఏడుపులు వినిపించసాగినై. ఎవరో ఎవర్నో తోస్తున్న చప్పుడు. భరించలేక భోరుమన్నశబ్దం.

ఆనందరావుకి మెదడు పనిచేయటంలేదు. ఎవరు? ఆ అమ్మాయేనా ?—ఈ ప్రశ్నకు సమాధానం దొరకటంలేదు. కిటికీ తలుపులు బంధింపబడే ఉన్నాయి.

ఒకరోజు నిద్ర లేవంగానే అమ్మని కేకేసి అడి గాడు. "రోజూ రాత్రి ఎవరేమ్మా, పక్కింట్లో ఆ ఏడుపులు" అని.

డీసెల్ ఇంజన్ల యజమానులకు విజ్ఞప్తి

ఈ క్రింద ఉదహరించబడిన డీసెల్ ఇంజన్ల పంపులు, నవరు కాలిబ్రేషన్, అరుగుదల లేని పాత నాజిల్సు, రీ కండిషనింగ్‌చేసి ఆధునిక యంత్రములపై కొత్త పరికరములతో అనుభవముగల పనివారిచే సకాలములో అందించగలము.

మెడోస్	ఫోర్డుసన్	ఉర్సూస్	లిస్టర్
కెంజి	డేవిడ్‌బ్రౌన్	జెటార్	నేషనల్
లేలండ్	పెర్గూసన్	పెట్టర్	డి టి 14
పెర్కిన్స్	బైలారస్	సిడ్లి	డి టి. 28

ఒకసారి ఆర్డరు ఇచ్చిన మా నైపుణ్యం మీకు తెలియగలదు.

శ్రీ విజయ దుర్గా డీసెల్ ఇండస్ట్రీస్
(రిజిష్టర్డు)
ఆంధ్రబ్యాంకు బిల్డింగ్సు, గవర్నరుపేట, విజయవాడ-2

పండ్లను మెరయునట్లు చేయుటకు
నోటిని శుభ్రపరచుటకు
వైటోడెంటునే వాడండి.

శ్రీవత్స కెమికల్స్ అండ్ డ్రగ్స్
ప్రైవేట్ లిమిటెడ్, మదరాసు-30.

"...కరకేవరు సాయినా ! ఆ అమ్మాయి—తాసిల్దారుగారి మూడో అమ్మాయి. ఆ మొగుడు వట్టి దగుల్బాజీట. రెండు నెల్లాయె ఇక్కడే తిష్ట వేశాడుట. వాడికి ఉద్యోగం సద్యోగం లేదు. ఖుషీయకోమాటు తే తే డబ్బు తెమ్మంటాడుట. ఈ పిల్లెక్కడనుంచి తెస్తుంది. లేకపోతే చెయ్యి చేసుకుంటాడంట........"

ఇహ ఆపైన వినలేకపోయాడు.

స్త్రీమీద చెయ్యి చేసుకోవటం అతని వూహకందని విషయం. అందులో తన కళ్ళెదురుగా తన జీవితంలో ఒక ప్రత్యేక స్థానాన్నిచ్చిన ఒక స్త్రీ బాధపడుతున్నదంటే అతడి హృదయం పటాపంచలై పోయింది. గదంతా చీకట్లు కమ్మింది.

తర్వాత పది రోజులూ అతడు చెవులు గట్టిగా మూసుకుని పక్కలో అటు నుంచి ఇటూ, ఇటు నుంచి అటూ దొర్లేవాడు. చెవులమీంచి చేతులు తీస్తే ఎక్కడ ఏడుపు వినిపిస్తుందో నన్న భయం. ఒక్కొక్కప్పుడు ఎంత చెవులు మూసుకున్నా చేతుల్ని భేదించుకుని ఏడుపు వినిపించేది. నరకయాతన పడేవాడు.

రోజు రోజుకీ అతడి కళ్ళు ఎరుపు వర్ణంలోకి మారుతున్నాయి. దవడలు లోతుకి పీక్కుపోయినై. అమ్మ కంగారుపడి పోతున్నది. నిర్జీవంగా ఉన్న అతడి ముఖంలోని మార్పు డాక్టరును కూడ కంగారు పెట్టింది.

కాలి బాధ కూడా ఎక్కువయిం దతడికి.

ఆరోజు ఇంజెక్షన్ ఇచ్చి వెడుతూ డాక్టరు అమ్మతో 'వేలూరు మళ్ళీ తీసుకెళ్ళాల్సి వస్తుంది. కాలు పైదాకా తీసేస్తేనే కాని లాభంలేదు.' అనటం విన్నాడు.

అతడికి కళ్ళంట నీళ్ళు చిమ్మాయి కళ్ళు తుడుచుకుంటూ అమ్మ లోపలకు వచ్చింది.

"మళ్ళీ వేలూరు వెళ్ళాలంటున్నాడు కదనమ్మా?" అమ్మ బావురుమంది.

"ఎందు కేడుస్తావ్ అమ్మా—ఇదేం కొత్త కాదుగా. నాకు ఆస్పత్రులూ తప్పవూ, నీకు చాకిరి తప్పదు. ఈమాటు ఇక్కడనుంచి కదల దలుచుకోలేదమ్మా."

అమ్మ ఏదో అనబోయింది గాని కుర్చీ వెనక్కు తిప్పుకుని పుస్తకాల రాక్ వద్దకు జరిగాడు.

రెండు రోజుల తర్వాత ఒక తెల్లారగట్ట పక్కిల్లు గంద్రగోళంగా ఉంటే కంగారుగా మేల్కొన్నాడు ఆనందరావు. అమ్మ కూడా మేల్కొంది. హడావుడిగా పక్కింటికి వెళ్ళింది గబుక్కున కుర్చీమీదికి గెంతి కుర్చీని కిటికీ కేసి జరుపుకున్నాడు.

అవతల కిటికీ బార్లా తెరిచి ఉంది ఎదురుగా మునుపు కనిపించిన పురుష విగ్రహం కనుపించింది. చేతులు కట్టుకుని తల వంచుకుని నిలబడి ఉన్నాడతడు.

ఏమయింది ? ఎందుకా గంద్రగోళం !—అంత జనం ఎవరు ?—ఇంకా అమ్మ రాదేం ?—

అమ్మ వచ్చేసరికి తెల్లవారింది.

'ఏమిటమ్మా, ఏమిటది' ఇంకా తన మాట పూర్తికాకుండానే 'ఆ అమ్మాయి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నదట' అంది అమ్మ. కుర్చీలో వెనక్కు కూలిపోయాడు ఆనందరావు. అమ్మ ఎంత కుదిపినా అతడు కదలలేదు. ★

పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు.1.25న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనిఎడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.W.P)
P. B. 86, JULLUNDUR CITY.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియా అంటే ఏమిటి?

'అది మెగ్నీసియం హైడ్రాక్సైడ్ యొక్క ఎమల్షన్—పిత్తమును అరికట్టి, విరోచనకారిగా పనిచేసి, సకల విధములగు గ్యాస్ట్రిక్ పరిస్థితులను మాన్పుటకు విరివిగా వాడబడుచున్న పదార్థము.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియాకు మెగ్నీసియం హైడ్రాక్సైడ్ మిక్చరు బి. పి., మెగ్నీసియా మాగ్మా యూ. ఎస్. పి., క్రీం ఆఫ్ మెగ్నీసియా బి. పి., మొదలగు పేర్లు గూడా ఉపయోగిస్తారు. దానికి ఏ పేరు పెట్టినా, అసలు పదార్థము ఒక్కటే. ఎల్లరు అంగీకరించే ఫార్మాకోపియాలో విధించిన కఠిన సూత్రాలను, ప్రమాణాలను అనుసరించియే ఇది తయారుచేయబడుతుంది. వ్యాపార సరళి కొరకు ఒక పేరు పెట్టి మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను అమ్మినప్పటికీ, ఆ వస్తువు నాణ్యత ఎంతమాత్రము తగ్గుట గాని, హెచ్చుటగాని జరుగదు. దానిని తయారుచేయువారిని గుర్తించుటకు మాత్రమే ఆ పేరు పనికొస్తుంది.

కాని, వాడుకదారుని మనస్తత్వము ప్రకారము ఈ వ్యాపార నామమునకు ముఖ్యత ఏర్పడుతుంది. ఏమంటే, ఎల్లరు మంచిదిగా ఎరిగిన పేరు దానిని తయారుచేయువారి నిజాయితీని గూర్చి వాడుకదారునికి వలసిన హామీ నిస్తుంది. అందువలననే లెక్కకు మిక్కుటమగు వాడుకదార్లు ప్రతిరోజు MandH మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను కొంటున్నారు. అది యునైటెడ్ స్టేట్స్ ఫార్మాకోపియాలోని సూత్రాల ననుసరించి తయారుచేయబడి, ఉత్పత్తివిధానంలో ప్రతిమెట్టు వద్ద దాని నాణ్యత కొరతపడకుండ పరీక్షింపబడి, స్వచ్ఛతలోను, పనితనములోను సంపూర్ణ దోషరహితముగ నుండుటయే కాక, అన్నిటి కన్న మిన్నగ, తదితర MandH ఫార్మాస్యూటికల్ వస్తువులవలె ఔషధ క్షేత్రంలో ఏభై ఏండ్లకు పైగా గడించిన అనుభవము దీని వంటియుండుట తటస్థించినది.

మార్టిన్ అండ్ హారిస్ ప్రై॥లి॥
రిజిస్టర్డ్ ఆఫీసు · మర్కెంటైల్ బిల్డింగ్స్, లాల్‌బజారు, కలకత్తా-1